మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 165 | శుక్రవారం 16 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


## పర్యావరణాన్ని పునరుద్ధరించకపోతే

# జైలుకు వెళ్ళాల్సిందే!



- కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టులో విచారణ
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ లతో కూడిన ధర్మాసనం ముందు వాదనలు
- లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారు
- ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ తెలంగాణ ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖలు చేసింది. పర్యావరణ నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించిన ధర్మాసనం హెచ్చరించింది. సీఎస్‌తో పాటు కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని చెప్పింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని.. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదేశించింది. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారని మరోసారి ధర్మాసనం ప్రశ్నించింది.

నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ నివేదికపై కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. ఈ సందర్భంగా విజిల్ బోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని ప్రస్తావించిన న్యాయవాదులు కోర్టు ఎదుట ప్రస్తావించారు. కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేశామన్న న్యాయవాదులు తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌తో కలిసి విచారించడం కుదరదని.. కేసులు కొట్టివేయాలన్న అప్లికేషన్స్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అవసరమైతే మరో పిటిషన్ వేయాలని కోర్టు సూచించింది. కంచగచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణను జులై 23వ తేదీకి వాయిదా వేసింది.

హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో



విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.




## సోనియాగాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ..

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ రాశారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ లేఖ రాశారు. తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీ మహిళల కాళ్లు కడిగించిన సంఘటనలు రాష్ట్ర మహిళల ఆత్మ గౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు.




## కాళ్లు కడిగించుకునే దొరల సంస్కృతి మీది..

**బీఆర్ఎస్‌కు సీతక్క కౌంటర్**

మిస్ వరల్డ్ అందాల పోటీలకు వచ్చిన కంటెస్టెంట్‌ల కాళ్లను మహిళలు కడగటంపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విమర్శలపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. మీరు ఎంతో మంది సినిమా యాక్టర్‌ల కోసం హైదరాబాద్‌ను ఏదోదో చేసినప్పుడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. సబితమ్మా అబద్ధాలకు అంబాసిడర్‌గా మారకు అంటూ హితవు పలికారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ:

### ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి




తెలంగాణలో ప్రైవేట్ కళాశాలల ఆర్థిక సంక్షోభం తీవ్రంగా పెరిగింది. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఆయన లేఖలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పెరిగినట్లు తెలిపారు.

**ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల పై ప్రభుత్వ నిర్లక్ష్యం**

బండి సంజయ్ తన లేఖలో, ఫీజు రీయంబర్స్‌మెంట్ పెండింగ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని గుర్తు చేశారు. "ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

## కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుంటే.. కాంగ్రెస్‌కూ బీఆర్ఎస్ గతే..

### సొంత పార్టీపై మధుయాష్కీ గౌడ్ హాట్ కామెంట్స్




అవినీతి, ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో గత ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ ను అరెస్టు చేయకుంటే ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవినీతిలో ఇంజినీర్లను అరెస్టు చేసి శిక్షించినంత మాత్రాన సరిపోదని వారికి ఆదేశాలిచ్చిన మంత్రి, ముఖ్యమంత్రిని శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

## పాక్ నుంచి అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవాల్సిందే

**రాజ్ నాథ్ సింగ్ డిమాండ్**

- పాక్ అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా?
- పాక్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ఆపాలి
- పాకిస్తాన్ ఉగ్ర శిబిరాలను ఎక్కడున్నా నాశనం చేస్తాం




## భూ వివాదాల పరిష్కారం కోసం లైసెన్స్‌డ్ సర్వేయర్లు - మంత్రి పొంగులేటి




తెలంగాణ రాష్ట్రంలో భూ లావాదేవీలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నైపుణ్యంతో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా కర్ణాటక రాష్ట్రంలో విజయవంతంగా అమలుచేస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు.కర్ణాటక రాష్ట్రంలో 1999లో సవరణలతో ప్రారంభమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తెలంగాణలో తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు స్పష్టమైన భూసరిహద్దు వివరాలతో కూడిన మ్యూటేషన్ స్కెచ్ (PMS) తయారవుతుంది.

## రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తవా


**- మాజీ మంత్రి హరీశ్ రావు**




పదేళ్ల హయాంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఒకదాని వెంట మరొకటి కూలిపోతున్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనల తెలంగాణ కు తీరని నష్టం వాటిల్లిందని బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 50 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని కామెంట్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు.

## నేటి మాట

**సంతోషంగా ఉండే వ్యక్తులంటే ఎక్కువ పొందేవాళ్లు కాదు.. ఇతరులకు ఎక్కువగా ఇచ్చేవాళ్లు**



- జాక్సన్ బ్రౌన్




## రెడ్ బుక్ మరువను..!

### కేడర్‌ను ఇబ్బంది పెట్టినవారిని వదలను..

- ఏడాది పాలనలో చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- కూటమి మధ్య చిచ్చుకు వైసిపి చేసే కుట్రలను తిప్పికొట్టండి..
- సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తా... పనిచేసే వారిని గుర్తిస్తా..
- మన పెద్దపండుగ మహానాడును విజయవంతం చేయండి..
- గుంతకల్లు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్..

"రెడ్ బుక్ మరువను! కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారిని వదలను!" అని స్పష్టం చేసిన మంత్రి నారా లోకేష్, పార్టీ కార్యకర్తలను ప్రజల్లో ప్రభుత్వం చేసిన పనులను వివరించడానికి పిలుపునిచ్చారు. గుంటకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"ప్రతి పార్టీ కార్యకర్తలు మన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నాం. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయలేని పనిని 11 నెలల పాలనలో మనం సాధించాం," అని మంత్రి లోకేష్ అన్నారు. 4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్, 6 వేల రూపాయల వికలాంగ పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాల చెల్లింపులు, అన్నక్యాంటీన్ల ప్రారంభం, ఉచిత గ్యాస్ పథకం, మత్స్యకారుల ఆర్థిక సాయం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్తు, రోడ్లపై గుంతలను పూడ్చడం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి : కేటీఆర్

- రేవంత్ రెడ్డి చేసిన అవినీతి వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది
- కంచ గచ్చిబౌలి అడవుల పునరుద్ధరణ చేపట్టాలి
- రేవంత్ రెడ్డి చేసిన పది వేల కోట్ల స్కామ్‌కు బాధ్యత వహించాలి: కేటీఆర్



2 లో

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు.

మన క్రాంతి KR TV
ఇది వాస్తవ పత్రిక...
శుక్రవారం 16 మే 2025

# రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తవా

తెలంగాణలో అధికార బీఆర్ఎస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మధ్య, సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హంగామా రేపాయి. పది సంవత్సరాల పాలనలో కట్టిన ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా కూలిపోతున్నాయని, తెలంగాణకు ప్రభుత్వం తీరని నష్టం కలిగించిందని రేవంత్ ఈ బుధవారం చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారి తీసింది.

ఇది నేపథ్యంలో, బీఆర్ఎస్ ముఖ్య నేత మరియు మాజీ మంత్రి హరీశ్ రావు, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బలమైన కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు, కాళేశ్వరం ప్రాజెక్టు గురించి రేవంత్ చెప్పినదంతా అబద్ధమని, దాని కింద 50 లక్షల ఎకరాలకు నీళు అందించిన విషయం గుర్తు చేశారు.

ఆయన ఆరోపణలు: "రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలు వేయడం ద్వారా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే చేస్తున్నారని" అన్నారు.

ఇక, హరీశ్ రావు, కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో 18 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని ప్రశ్నించారు. "ఇరిగేషన్ శాఖలో మేము ఉద్యోగాలు ఇచ్చామని నిరూపిస్తే, రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా?" అని ఆయన సవాలు విసిరారు.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు విషయంలో కూడా హరీశ్ రావు రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఎస్ఎల్బీసీకి రూ. 3,900 కోట్లు ఖర్చు పెట్టామని" చెప్పారు.

ఇక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కూడా విమర్శలు చేస్తూ, "రేవంత్ రెడ్డి తమ రాష్ట్రానికి నీళు విడిచి, పాకిస్తాన్‌కు అప్పు ఇవ్వడం గురించి ఆలోచించాలి" అన్నారు.

# పాక్ నుంచి అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవాల్సిందే - రాజ్ నాథ్ సింగ్ డిమాండ్

కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పాకిస్తాన్ వద్ద ఉన్న అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా? అని ప్రపంచాన్ని ప్రశ్నించారు. అణు శక్తి సంస్థ ను పాక్ నుంచి అణ్వాయుధాలను తీసుకోలాలని, వాటి పర్యవేక్షణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు రాజ్ నాథ్ సింగ్ జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ పర్యటన సందర్భంగా చేసినవి.

పాక్ అణ్వాయుధాల పై అంతర్జాతీయ పర్యవేక్షణ అవసరం

రాజ్ నాథ్ సింగ్, పాక్ నుండి అణ్వాయుధాలు స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం గురించి మాట్లాడారు. "పాకిస్తాన్ వద్ద ఉన్న అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా అనే ప్రశ్న ప్రపంచానికి వేయాలనే ఉంది. అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (IAEA) ఇవి పర్యవేక్షించడానికి అంగీకరించాలి" అని ఆయన పేర్కొన్నారు.

"ఆపరేషన్ సిందూర్" తరువాత భారత సైన్యం సిద్ధత సమీక్ష

రాజ్ నాథ్ సింగ్ ఈ పర్యటనలో, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" తరువాత భారత సాయుధ దళాల సిద్ధతను సమీక్షించారు. జమ్మూ-కశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ సరిహద్దుల్లో పడిన షెల్స్‌ను కూడా పరిశీలించారు.

శ్రీనగర్‌లోని ఆర్మీ 15 కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన రాజ్ నాథ్, అక్కడ జవాన్లతో ముచ్చటించారు. సైన్యంపై ఆయన ప్రశంసలు కురిపిస్తూ, "భారత్‌పై ఉగ్రదాడి జరిగితే, దాన్ని యుద్ధ చర్యలుగా పరిగణిస్తాము" అని స్పష్టం చేశారు.

ఉగ్రవాదాన్ని అరికట్టడానికి "పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ఆపాలని" రాజ్ నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. "ఈ ఉగ్రశిబిరాలను ఎక్కడ ఉన్నా నాశనం చేస్తాము" అని ఆయన దృఢ నిశ్చయంతో అన్నారు.

జవాన్లకు నివాళి

పహల్గాం ఉగ్రదాడిలో మృతిచెందిన జవాన్లను, రాజ్ నాథ్ సింగ్ శిరస్సు వంచి నివాళి అర్పించారు. "ఉగ్రవాదానికి ప్రతిఘటించి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు వందనం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. అలాగే, గాయపడిన జవాన్లకు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

"ఆపరేషన్ సిందూర్" ప్రతీకార చర్య

రాజ్ నాథ్ సింగ్, "ఆపరేషన్ సిందూర్"ను భారత వైమానిక దళాల అతిపెద్ద ప్రతీకార చర్యగా అభివర్ణించారు. ఆయన మాటల్లో, "మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయి. ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉంద" అని తెలిపారు.

# భూ వివాదాల పరిష్కారం కోసం లైసెన్స్‌డ్ సర్వేయర్లు

## - మంత్రి పొంగులేటి

తెలంగాణ రాష్ట్రంలో భూ లావాదేవీలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నైపుణ్యంతో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా కర్ణాటక రాష్ట్రంలో విజయవంతంగా అమలుచేస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు.



కర్ణాటక రాష్ట్రంలో 1999లో సవరణలతో ప్రారంభమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తెలంగాణలో తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు స్పష్టమైన భూసరిహద్దు వివరాలతో కూడిన మ్యూటేషన్ స్కెచ్ (PMS) తయారవుతుంది. ఆ వివరాలు కాబట్టి భూముల కొనుగోలుకు సంబంధించి వివాదాలు తగ్గుతాయని, లావాదేవీలు మరింత పారదర్శకంగా జరిగే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

5,000 మందికి లైసెన్స్‌డ్ సర్వేయర్ గా అవకాశం

ఈ కొత్త విధానంలో భాగంగా, 5,000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించే ప్రక్రియ ప్రారంభమైంది. దీని కోసం ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మంత్రి చెప్పారు. అర్హులైనవారిని ఎంపిక చేసి, వారికి తెలంగాణ సర్వే శిక్షణా అకాడమీలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

కర్ణాటక లో విజయవంతమైన విధానం

కర్ణాటకలో ఈ పథకం 2005-06 నుండి అమలులో ఉంది. అక్కడ ప్రస్తుతం 6,000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు, 4,000 మంది ప్రభుత్వ సర్వేయర్లు సేవలందిస్తున్నారు. ఒక్కో లైసెన్స్‌డ్ సర్వేయర్ నెలకు సగటున 23 దరఖాస్తులు స్వీకరిస్తూ, 25,000 నుంచి 30,000 రూపాయల ఆదాయాన్ని పొందుతున్నట్లు వెల్లడించారు. సర్వేయర్లు తమ పనులను పూర్తి చేసి, రిజిస్ట్రేషన్ ముందు స్కెచ్‌ను పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ పనిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి, సంబంధిత అధికారి ఆమోదిస్తారు.

భూభారతి చట్టం ద్వారా శాశ్వత భూ సమస్యల పరిష్కారం

తెలంగాణలో లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తీసుకురావడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భూభారతి చట్టం అమలులోకి రావడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. "ఈ చట్టంలో భూమి సర్వే మ్యాపును జతపరచడం తప్పనిసరి చేసింది, తద్వారా భూ లావాదేవీలలో నిఖార్సయినతను కల్పించవచ్చని" మంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి

కర్ణాటకలో సర్వేయర్ల నియామకం గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నట్టు, తెలంగాణలో కూడా ఈ విధానాన్ని ప్రవేశపెడితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి చెప్పారు.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి : కేటీఆర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు.

ప్రభుత్వం తరపున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర?త్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమే. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగింది. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందే. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కాళ్లు కడిగించుకునే దొరల సంస్కృతి మీది..బీఆర్ఎస్‌కు సీతక్క కౌంటర్

మిస్ వరల్డ్ అందాల పోటీలకు వచ్చిన కంటెస్టెంట్‌ల కాళ్లను మహిళలు కడగటంపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విమర్శలపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. మీరు ఎంతో మంది సినిమా యాక్టర్‌ల కోసం హైదరాబాద్‌ను ఏదోదో చేసినప్పుడు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. సబితమ్మా అబద్దాలకు అంబాసిడర్‌గా మారకు అంటూ హితవు పలికారు. తప్పుడు మాటలు మానేయాలని ప్రజలు ఎవరూ ఊరుకోరని మండిపడ్డారు.

మీలాంటి వాళ్లు, మీ నాయకుల లాంటి వాళ్లు తెలంగాణ ప్రజలను అనిచిపెట్టి కాళ్లు కడిగించుకున్న చరిత్ర, కాళ్లు మొక్కించుకున్న చరిత్ర మీదే అని మండిపడ్డారు. ఆ దురహంకారానికి వ్యతిరేకంగానే తెలంగాణ సమాజం తిరుగుబాటు జెండాను ఎగరవేసిందని అన్నారు. నిన్న జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సంప్రదాయం, గిరిజన సంప్రదాయం ఆధారంగానే మర్యాదలు చేశామన్నారు. కాకతీయుల వారసత్వాన్ని, రుద్రమదేవి పౌరుశాన్ని కళారూపంలో ప్రదర్శించామని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల ఆత్మగౌరవం గుర్తుకు రాలేదని అధికారం పోయిన తరవాతనే బీఆర్ఎస్‌కు ఆత్మగౌరవం గుర్తుకువస్తుందని మండిపడ్డారు.

# సోనియాగాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ..

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ రాశారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ లేఖ రాశారు. తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీ మహిళల కాళ్లు కడిగించిన సంఘటనలు రాష్ట్ర మహిళల ఆత్మ గౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ఆత్మగౌరవంతో సాధించుకున్న తెలంగాణను బానిసత్వం వైపు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తోందని తెలిపారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అడుగడుగునా మోసం చేస్తోందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే తన తీరు మార్చుకోవాలని లేఖలో స్పష్టం చేశారు. విదేశీ మహిళలకు కాళ్లు కడిగించిన ఘటన తీవ్రమైన దుమారానికి, వివాదానికి దారితీస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు, తల్లులకు, అక్కాచెల్లెళ్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ పార్టీపై తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం మిస్ వరల్డ్ పోటీదారులు ములుగు, రామప్ప దేవాలయ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంలోకి వెళ్లే ముందు అందాల భామలు కాళ్లు కడుక్కుని వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు నీళ్లు పోయడం వివాదాస్పదమైంది. తెలంగాణ మహిళలతో అందాల భామల కాళ్లు కడిగిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ఇది తీవ్ర అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా బీఆర్ఎస్ మహిళా నేతలు.. సోనియాగాంధీకి లేఖ రాశారు. ఈ వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో అందాల భామల హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు

# మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా వ్యాఖ్యలపై ఆగ్రహం: 'క్షమాపణ చెప్పండి'



మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సుప్రీంకోర్టును తీవ్రంగా క్షోభపెట్టాయి. సోఫియా ఖురేషీపై చేసిన అభ్యంతరాస్పద వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. "మంత్రిగా మీరు ఏ విధమైన మాటలు మాట్లాడుతున్నారు?" అని సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మాసిహ్ లతో కూడిన ధర్మాసనం మంత్రి విజయ్ షా పై మండిపడింది.

ధర్మాసనం, "దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, మీలాంటి బాధ్యతాయుత పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడడం అసంబద్ధం," అని వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు, ఈ కేసులో సున్నితంగా వ్యవహరించాలని, ముందుగా హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని మంత్రి విజయ్ షాకు సూచించింది.

తాజాగా, ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు కొన్ని వివరాలను వెల్లడించారు. ఆమెను ఉద్దేశించి, "ఉగ్రవాదుల సోదరి" అని విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో నేరుగా విమర్శలు వెల్లువెత్తడంతో, హైకోర్టు సుమోటోగా స్పందించి, మంత్రి పై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని ఆదేశించింది.

అటు, విజయ్ షా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపున న్యాయవాది, "ముఖ్యంగా, మా క్లయింట్ క్షమాపణలు చెప్పిన తరువాత మీడియా ఆయన వ్యాఖ్యలను వక్రీకరించింది" అని వాదించారు. అయితే, సీజేఐ, "మీరు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేద?" అని ప్రశ్నించారు. శుక్రవారం ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది, కానీ మంత్రి తీరును తప్పుపట్టింది. "ముందుగా క్షమాపణ చెప్పండి" అని సుప్రీం సూచించింది.

# సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ: ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

తెలంగాణలో ప్రైవేట్ కళాశాలల ఆర్థిక సంక్షోభం తీవ్రంగా పెరిగింది. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఆయన లేఖలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పెరిగినట్లు తెలిపారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల పై ప్రభుత్వ నిర్లక్ష్యం

బండి సంజయ్ తన లేఖలో, ఫీజు రీయంబర్స్‌మెంట్ పెండింగ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని గుర్తు చేశారు. "ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. సిబ్బందికి జీతాలు, అధ్యాపకులకు భత్యాలు చెల్లించడం కూడా కష్టమైన పరిస్థితి. ఫీజు రీయంబర్స్‌మెంట్ వాయిదా కారణంగా కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి," అని ఆయన చెప్పారు.

విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో

బండి సంజయ్ మాట్లాడుతూ, "ఈ పరిస్థితుల్లో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతున్నాయి. అయితే, ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. కొన్ని డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూసుకుపోయాయని వేదన వ్యక్తం చేస్తున్నారు," అని వివరించారు.

సీఎం ఇచ్చిన హామీని విస్మరించడం దురదృష్టకరమని బండి సంజయ్ విమర్శ

ప్రస్తుత పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటూ, అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఆయన తప్పుపట్టారు. "ఒకవేళ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా ఫీజు బకాయిలను చెల్లించవచ్చని, లేకపోతే 12 వాయిదాల ద్వారా చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కానీ ఈ హామీని విస్మరించడం దురదృష్టకరమైంది," అని బండి సంజయ్ అన్నారు.

బండి సంజయ్, తెలంగాణ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, "ఈ విద్యా సంవత్సరంలోనే ఫీజు బకాయిలను నిర్ణీత సమయంలో చెల్లించాలని ప్రభుత్వం ప్రకటించిన హామీ పట్ల ప్రశ్నిస్తున్నాను. విద్యార్థుల భవిష్యత్తు, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టుకుని వెంటనే చర్యలు తీసుకోవాలి," అన్నారు.

"విద్యారంగంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు మానసిక ఒత్తిడి ఎదురవుతోందని" బండి సంజయ్ తెలిపారు.

# రెడ్ బుక్ మరువను..!

## కేడర్‌ను ఇబ్బంది పెట్టినవారిని వదలను..

"రెడ్ బుక్ మరువను! కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారిని వదలను!" అని స్పష్టం చేసిన మంత్రి నారా లోకేష్, పార్టీ కార్యకర్తలను ప్రజల్లో ప్రభుత్వం చేసిన పనులను వివరించడానికి పిలుపునిచ్చారు. గుంటకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"ప్రతి పార్టీ కార్యకర్తలు మన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నాం. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయలేని పనిని 11 నెలల పాలనలో మనం సాధించాం," అని మంత్రి లోకేష్ అన్నారు.

4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్, 6 వేల రూపాయల వికలాంగ పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాల చెల్లింపులు, అన్నక్యాంటీన్ల ప్రారంభం, ఉచిత గ్యాస్ పథకం, మత్స్యకారుల ఆర్థిక సాయం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్తు, రోడ్లపై గుంతలను పూడ్చడం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

వైసీపీ వారు స్కూళ్లు మూసిపెడతారని ప్రచారం చేస్తుండడం అవాస్తవమని అన్నారు. "మేము ఒక పాఠశాలను కూడా మూయడం లేదు. మన లక్ష్యం ఒక్క క్లాస్ కు ఒక టీచర్ ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దాలని," అని ఆయన వెల్లడించారు. గతంలో 1200 పాఠశాలల్లో టీచర్లు ఉన్నప్పుడు, ప్రస్తుతం 9800 మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయి.

"మా ప్రభుత్వం బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేసి విజయాన్ని సాధించింది. భవిష్యత్తులో కూడా ఈ పొత్తులు కొనసాగుతాయి," అని లోకేష్ చెప్పారు. అలాగే, వైసీపీ చేసిన అవస్థలకు సమర్థవంతంగా ఎదురు తిరుగాలని సూచించారు.

పార్టీ కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో లోకేష్ చురుకైన పిలుపు ఇచ్చారు. "మా పార్టీ 94 శాతం సీట్లు గెలిచింది. ఇందుకు కారణం కార్యకర్తల కష్టం మరియు సమర్పణ," అని పేర్కొన్నారు. మరోవైపు, "వార్షిక సభ్యత్వం సేకరణలో టీడీపీ ఈసారి దేశంలో ఎక్కడా లేని విధంగా కోటి సభ్యత్వాలను సేకరించింది" అని తెలిపారు.

"రెడ్ బుక్ మరువను! మన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసే వారిని వదలను. మా కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి, వారికి మేలు చేయడం సరికొత్త లక్ష్యం," అని ఆయన స్పష్టం చేశారు.

"పార్టీ కేడర్ కు కావాల్సిన సూచనలు చేరవేసేందుకు మహానాడు తర్వాత కొత్త యాప్ పై టీడీపీని ప్రారంభిస్తాం. దీనిద్వారా బూత్, క్లస్టర్, ప్రతి కార్యకర్త కు ఒకే యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాల సమాచారం అందుతుంది," అని ఆయన తెలిపారు.

లోకేష్, జూన్ 18, 19, 20న నియోజకవర్గ స్థాయిలో మినీ మహానాడు, 27, 28, 29 తేదీల్లో కడపలో మహానాడు నిర్వహించబడతాయని, ఈ కార్యక్రమాలలో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

"వైసీపీ ప్రభుత్వం చేసిన చెడు పాలనను చూస్తూ, మన ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న మంచి పనులను గుర్తించి, ప్రజల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్ళే క్రమంలో కార్యకర్తల సహకారం చాలా అవసరం," అని నారా లోకేష్ అన్నారు.

# కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుంటే.. కాంగ్రెస్‌కూ బీఆర్ఎస్ గతే..

## సొంత పార్టీపై మధుయాష్కీ గౌడ్ హాట్ కామెంట్స్

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో గత ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ ను అరెస్టు చేయకుంటే ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవినీతిలో ఇంజినీర్లను అరెస్టు చేసి శిక్షించినంత మాత్రాన సరిపోదని వారికి ఆదేశాలిచ్చిన మంత్రి, ముఖ్యమంత్రిని శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలపై జలసాధన సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మధుయాష్కీ గౌడ్ పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమం కొనసాగిందని పదేళ్ల కేసీఆర్ పాలన అవినీతియే లక్ష్యంగా సాగిందని విమర్శించారు.

ఆ బాధ్యత రేవంత్ రెడ్డిపై ఉంది:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే ఏడాదిన్నర పూర్తయింది. మరో మూడున్నరేళ్ల పదవీ కాలం ఉంది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ అవినీతిపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున గత ప్రభుత్వం అవినీతిని బయటకు తీయాల్సిన సామాజిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని మధుయాష్కి అన్నారు. ఈ విషయాన్ని మా ప్రభుత్వానికి గుర్తు చేయడానికి గతంలో వెనుకాడలేదని ఇప్పుడు వెనకాడబోనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని చెప్పారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు నిపుణులను తీసుకెళ్లి చేపట్టాల్సిన చర్యలపై చర్చిద్దామన్నారు. తనకు పార్టీ పదవులు ముఖ్యం కాదని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అన్నారు. రిపోర్టులు ఇచ్చి కాలయాపన చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే మా ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి విజయ రామారావు, రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, ఇంజనీరింగ్ నిపుణులు తదితరులు హాజరయ్యారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



మోత్కూర్ ,15 మే (క్రాంతి న్యూస్):మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు వాగు పక్కన ఉన్న జక్కుల వారి బావి దగ్గరలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంట్ షాక్ తగిలి ఎద్దు గురువారం మృతి చెందింది. మోత్కూరు పట్టణానికి చెందిన రైతు జక్కుల ఉపేందర్ ఎద్దు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమీపంలో మేత మేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ గోడలు లేకపోవడంతో ఎద్దు ట్రాన్స్ఫార్మర్ సమీపం కు వెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు రైతు తెలిపారు. ఎద్దు విలువ 80 వేల వరకు ఉంటుందని, నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఎద్దు మృతి తీవ్ర నష్టాన్ని కలిగించిందని రైతు విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో మూగజీవాలకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆ ప్రాంత రైతులు కోరారు.

# ‘రైతుల ప్రాణాలంటే తెలంగాణ ప్రభుత్వానికి లెక్కలేదు’



హైదరాబాద్,15 మే (క్రాంతి న్యూస్):ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు చనిపోతే రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. రైతుల ప్రాణాలంటే తెలంగాణ ప్రభుత్వానికి లెక్కలేదని విమర్శించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. ‘40 కేజీల వరి ధాన్యం బస్తా నుంచి 4 కేజీల తరుగు తీస్తున్నారు. 13 లక్షల క్వింటాళ్ల ధాన్యం తరుగు రూపంలో పక్కదారి పడుతుంది. 6 వేల కోట్ల రూపాయల తరుగు రూపంలో రైతుల నుంచే కొట్టేస్తున్నారు.

ఇది ఎవరి ఖాతాల్లో చేరుతోంది. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన రైస్ మిల్లు లు ఎన్ని ?, బ్లాక్ లిస్ట్ లో పెట్టిన రైస్ మిల్లులకు మళ్ళీ ఎందుకు ధాన్యం పంపుతున్నారు ? ,గతంలో ధాన్యం తీసుకుని సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లులకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు ?, ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ తో దర్యాప్తు చేయించాలి. బీఆర్ఎస్ పాలనలో సివిల్ సప్లై శాఖలో అవినీతి జరిగిందని ఆరోపించిన రేవంత్, ఉత్తమ్... ఎందుకోసం విచారణ చేయడం లేదు ?’ అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.

# ఈనెల 17 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెంపు



హైదరాబాద్,15 మే (క్రాంతి న్యూస్): ఈనెల 17 నుంచి హైదరాబాద్ మెట్రో రైల్ ఛార్జీలు పెరగనున్నాయి. కనీస ఛార్జీ రూ.10 నుంచి రూ.12కి, గరిష్ఠ ఛార్జీ రూ.60 నుంచి 75కి పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ప్రకటించింది.

పెరిగిన ఛార్జీల వివరాలు

మొదటి రెండు స్టాప్‌లకు రూ.12 , రెండు నుంచి 4 స్టాప్‌ల వరకు రూ.18,4 నుంచి 6 స్టాప్‌ల వరకు రూ.30,6 నుంచి 9 స్టాప్‌ల వరకు రూ.40,9 నుంచి 12 స్టాప్‌ల వరకు రూ.50,12 నుంచి 15 స్టాప్‌ల వరకు రూ.55,15 నుంచి 18 స్టాప్‌ల వరకు రూ.60, 18 నుంచి 21 స్టాప్‌ల వరకు రూ.66,21 నుంచి 24 స్టాప్‌ల వరకు రూ.70,24 స్టాప్‌లు.. ఆపైన రూ.75

# మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ సేవలు అభినందనీయం

**-మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య**

**రూ. 19,000/- వేల ఆర్థిక సహాయం,25 కిలోల బియ్యం అందజేత**



మోత్కూర్ ,15 మే (క్రాంతి న్యూస్): మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందు ఉంటూ 200 కుటుంబాలకు పైగా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య అన్నారు. వాట్సాప్ గ్రూప్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ,సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్నారు. మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు వరధాటి వెంకన్న భార్య నీలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆ నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో మన మోత్కూర్ స్వచ్ఛంద సేవా సంస్థ మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ ని ఆశ్రయించారు దీంతో వాట్సాప్ గ్రూప్ సభ్యులు, దాతలు రూ .19,000/- ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం గురువారం మృతురాలి భర్త వెంకన్నకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు గనగాని నరసింహ, వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు దబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, గంధం శ్రీనివాసరావు, కోమటి మచ్చగిరి , మర్రి అనిల్ కుమార్, బుర్ర సంతు, బొల్లెపల్లి శ్రావణ్, గాదబోయిన నాగరాజు, కోమటి జనార్ధన్,కడమంచి రమేష్,నిమ్మల శ్రీనివాస్ యాదవ్,కుటుంబ సభ్యులు రాజు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మతాన్ని రాజకీయాలకు వాడుకోవద్దు: మంత్రి సీతక్క



హైదరాబాద్ ,15 మే (క్రాంతి న్యూస్):మతాన్ని రాజకీయాలకు వాడుకోవద్దని, మానవత్వంతో కూడిన మతాన్ని ప్రజలు ఇష్టపడతారని మంత్రి సీతక్క అన్నారు. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ దహించు అగ్ని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పరిశుద్ధాత్మ అగ్ని సదస్సులు పేరుతో జరుగుతున్న యూత్ మీటింగ్స్ కు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతానికి మానవత్వం జోడిస్తేనే లోక కల్యాణం అవుతుందన్నారు. మతాలు వేరైనా, దేవుళ్లు వేరైనా ఎవరి విశ్వాసాలు వారివని ఎవరి విశ్వాసాలను వారు నమ్ముతూ సాటి మనిషిని ప్రేమించాలని ఆమె అన్నారు. మనదేశం లౌకిక రాజ్యాంగంగా పెద్దలు నిర్మించారని, ఇక్కడ అన్ని మతాల పట్ల సమాన గౌరవం ఉంటుందన్నారు. మత సంస్థలు మత ప్రచారానికే పరిమితం కాకుండా ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం కోసం పాటు పడాలని మనం చేసే సేవ వెయ్యేండ్లు ప్రజలు గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ థామస్ మాట్లాడుతూ తెలంగాణ, ఏపీలో సంఘాలతో కేవలం యేసు క్రీస్తు సువార్తనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పేదలకు అన్నదానం,వితంతువులకు కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, అనాథ పిల్లలకు ఉచిత విద్య, యువతులకు వివాహాలు జరిపిస్తామన్నారు. చెడు అలవాట్లకు బానిసైన యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతామన్నారు.ఈనెల 17వ తేదీ వరకు ఈ సదస్సులు జరుగుతాయని చెప్పారు.

# యాదాద్రి, పోచంపల్లి సందర్శించిన అందాల భామలు



క్రాంతి న్యూస్ :మిస్ వరల్డ్ పోటీదారులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని, పోచంపల్లి చేనేత పరిశ్రమను సందర్శించారు. స్థానిక ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇకత్ చీరలను పరిచయం చేశారు. అంతేకాకుండా తయారీ విధానాన్ని కూడా పరిశీలించి.. అనంతరం స్వయంగా చీరలను నేసి సంతోషపడ్డారు.

సాంస్కృతిక వారసత్వం. ఇక్కత్ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. అలాంటి భూదాన్ పోచంపల్లి గ్రామ చేనేత పార్క్‌ను ఈసారి అంతర్జాతీయ సుందరీమణుల మన్ననలు పొందింది. ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు ఈ గ్రామాన్ని సందర్శించి.. స్థానిక సంస్కృతి, కళలు, మ్యూజిక్‌తో మమేకమయ్యారు. సిందూరం, సంగీతం, చేతి నేతల మధ్య కళాత్మకమైన ఈ సందర్శనం అతిథుల హృదయాలను రంజింపజేసింది.

గ్రామ చేనేత పార్క్ ప్రవేశద్వారం దగ్గరే స్థానికులు సంప్రదాయ దుస్తుల్లో అందాల భామలకు స్వాగతం పలికారు. సిందూరం నుదుట దిద్ది.. పువ్వుల మాలలు అందించారు. పోచంపల్లికి హృదయపూర్వక స్వాగతం అంటూ అందగత్తెలకు హృదయాలను హత్తుకునేలా ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్క్ మ్యూజియంలోని స్టాల్‌లను సందర్శించారు.

ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులో పరిశీలించిన అతిథులు.. నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకత కంటెస్టెంట్ల మనసును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అలాగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి కరేబియన్ దేశాలకు చెందిన 9 మంది సుందరీమణులు వచ్చారు. ఆలయ గెస్ట్ హౌస్ దగ్గర అధికారులు ఘన స్వాగతం పలికారు. గెస్ట్ హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో ఆలయ మాడ వీధుల్లో విహరించారు.

# ‘ఇది తెలంగాణ ఆడబిడ్డలకు అత్యంత తీవ్రమైన అవమానం’



హైదరాబాద్,15 మే (క్రాంతి న్యూస్):మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా హైదరాబాద్ కు వచ్చిన విదేశీ వనితలకు తెలంగాణ ఆడబిడ్డల చేత కాళ్లు కడిగించడాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఈ విషయంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మన ఆడబిడ్డల అభిమానాన్ని తాకట్టుపెట్టారంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగిస్తారా? అంటూ ప్రశ్నించారు కిషన్‌రెడ్డి. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. ‘

ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు. 72వ మిస్‌వరల్డ్ పోటీల్లో భాగంగా.. కల్చరల్, స్పిరిచువల్ టూర్‌లో పాల్గొనేందుకు.. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ అయిన రామప్ప దేవాలయానికి ప్రపంచ అందగత్తెలు వచ్చిన సందర్భంలో.. విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరం.

సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి. భారతీయులను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ చరిత్ర. ఢిల్లీలోని ఆ కాంగ్రెస్ పార్టీ పెద్దలను సంతృప్తి పరిచేందుకే రాహుల్ గాంధీ.. భారతీయ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాళ్లు కడిగించారు.

‘అతిథి దేవో భవ’ మన విధానం.. కానీ అతిథిని గౌరవించే క్రమంలో మన మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం క్షమార్హం కాదు. విదేశీ అందగత్తెలముందు మన గౌరవాన్ని పెంచేలా వ్యవహరించి ఉంటే బాగుండేది. కానీ మన గౌరవాన్ని దిగజార్చింది. ప్రజల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత కానీ.. దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఏమాత్రం సమర్థనీయం కాదు.

ఇందుకుగానూ.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి.. భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి’ అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లోకేష్



ఒంగోలు,15 మే (క్రాంతి న్యూస్ ): ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఈ ఉదయం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేసుకున్నారు.

యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా మరో ఎయిర్‌పోర్టు.. ఆ జిల్లాలో 1379 ఎకరాల్లో డబ్బులు విడుదల

ఏపీ ,15 మే (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మరో ఏడు ఎయిర్‌పోర్టుల్ని ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు జిల్లాలవారీగా ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపగా.. అక్కడ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో ఆయా జిల్లాల్లోని విమానాశ్రయాలకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయానికి సంబంధించి అడుగులు వేగంగా పడుతున్నాయి. భూమి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు మొదలయ్యాయి. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేల చొరవతో జిల్లాలోని కౌరుగుంటలో భూ సమస్యలు పరిష్కారం అయ్యాయి. రైతులతో మాట్లాడి, నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం రూ. 30 కోట్లు విడుదల చేసింది. భూ సమస్యల పరిష్కారం కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశారు.



కౌరుగుంటలో విమానాశ్రయం కోసం భూమిని సేకరించాలని అధికారులు నిర్ణయించారు. సర్వే నంబర్లు 334, 335లో 302 ఎకరాలను సేకరించాలని అనుకున్నారు. ఇప్పటి వరకు 215.20 ఎకరాలను సేకరించి, లబ్ధిదారులకు పరిహారం ఇచ్చారు. కానీ, వారసత్వ సమస్యల వల్ల 65 మంది రైతులకు సంబంధించిన 87.65 ఎకరాలకు పరిహారం ఆగిపోయింది. దీనికి సంబంధించి రూ. 11.39 కోట్ల పరిహారం అందుబాటులో ఉంది. అధికారులు ఇప్పటికే గ్రామసభలు నిర్వహించినా ఫలితం లేకపోయింది. గత ఐదేళ్లుగా గత ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. అందుకే విమానాశ్రయ నిర్మాణాన్ని కందుకూరుకు తరలిస్తారని ప్రచారం జరగడంతో రైతులు నిరాశ చెందారు.. తమ భూములు పనికిరాకుండా పోయాయి అనుకున్నారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక, దగదర్తిలో విమానాశ్రయం దిశగా అడుగులుపడ్డాయి. ఇటీవల కేంద్రం నుంచి వచ్చిన అధికారులు జిల్లాకు వచ్చి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ముఖ్యంగా భూసేకరణ సమస్యలపై దృష్టి పెట్టారు. కౌరుగుంటలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి, వారికి పరిహారం ఇవ్వడానికి సిద్ధమయ్యారు. తహసీల్దారు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. రైతుల కోసం ప్రభుత్వం మొదటి విడతగా రూ. 30 కోట్లు విడుదల చేసింది. ఈ దగదర్తి ఎయిర్‌పోర్టును మొత్తం 1379 ఎకరాల్లో ప్లాన్ చేస్తున్నారు.. ఈ మేరకు 669 ఎకరాలు ఇప్పటికే సేకరించగా.. మరో 710 ఎకరాలు భూసేకరణ చేస్తున్నారు.

ఈ మేరకు దగదర్తి ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో గ్రామ రెవెన్యూ అధికారి , పంచాయతీ కార్యదర్శి, గ్రామ సహాయ రెవెన్యూ అధికారి ఉంటారు. రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తారు. ఆ తరువాత తహసీల్దారుకు నివేదిక ఇస్తారు. తహసీల్దారు పరిశీలించి, వాస్తవికతను నిర్ధారిస్తారు. ఆ తరువాత పరిహారం అందిస్తారు. విమానాశ్రయంలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాము అన్నారు అధికారులు. ఐదు బృందాలతో విచారణ నిర్వహించి, వాస్తవ లబ్ధిదారులను నిర్ణయిస్తామంటున్నారు.

# అస్వస్థతకు గురైన వల్లభనేని వంశీ.. ఆసుపత్రికి తరలించిన పోలీసులు



ఏపీ ,15 మే (క్రాంతి న్యూస్ ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. జైల్లో ఉన్న వంశీ అస్వస్థతకు గురయ్యాడు. శ్వాస తీసుకోవడంతో ఆయన ఇబ్బందులు పడ్డారు. ఇది గమనించిన పోలీసులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆస్పత్రి వద్దకు వైసీపీ వర్గీయులు భారీగా చేరుకున్నారు. వల్లభనేని వంశీ ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు.

మల్లవల్లి భూముల్లో తమకు రావాల్సిన పరిహారం వల్లభనేని వంశీ తనకు అనుకూలంగా ఉన్న వారికి ఇప్పించారని వంశీపై కేసు నమోదు చేశారు హనుమాన్ జంక్షన్ పోలీసులు.. అయితే, ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్ వేశారు వల్లభనేని వంశీ.. దీనిపై విచారణ జరిపి ముందస్తు బెయిల్ ఇచ్చింది నూజివీడు కోర్టు. అయితే, వల్లభనేని వంశీకి ముందస్తు బెయిల్ వచ్చినా.. ఆయన జైలులోనే గడపాల్సిన పరిస్థితి.. మరికొన్ని కేసుల్లో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు.. ఆత్కూరులో 8 ఎకరాలు కబ్జా చేశారని వంశీపై కేసు నమోదు చేశారు పోలీసులు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన కేసులోనూ ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# మే 20న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలి:

## ట్రాన్స్‌పోర్టు యూనియన్లు



అయ్యన్నపేట,15 మే (క్రాంతి న్యూస్ ): రవాణా రంగాన్ని కాపాడేందుకు మే 20న కార్మికులందరూ టైర్ బంద్ చేయాలని ట్రాన్స్‌పోర్టు యూనియన్లు పిలుపునిచ్చాయి. గురువారం యూటీఎఫ్ కార్యాలయంలో ట్రాన్స్‌పోర్టు యూనియన్ సమావేశం ఏర్పాటు చేసింది. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంపై ఆర్థిక దాడికి పాల్పడుతుందని ఆరోపించారు. నూటికి 90 శాతం మంది ఓనర్ కమ్ డ్రైవర్లుగా స్వయం ఉపాధి పొందుతున్న రవాణా రంగాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు మోటారు వాహన చట్టంలో అనేక మార్పులు చేశారని విమర్శించారు. అందులో భాగంగానే ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేయకుండా అద్దె బస్సులు, ఆన్ కాల్ డ్రైవర్ల తో శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ఈ నెల 20న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. దర్శనం టికెట్లు, గదులు, ఆర్జిత సేవలు బుక్ చేస్కోండి



ఏపీ ,15 మే (క్రాంతి న్యూస్ ): తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలనుకునే భక్తులకు టీటీడీ ప్రతి నెలా ఆన్‌లైన్ కోటాలో దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, వసతి గదుల్ని విడుదల చేస్తోంది. ప్రతి నెలా ఒక షెడ్యూల్‌ను ఫిక్స్ చేసింది టీటీడీ.. ఒకవేళ ఈ షెడ్యూల్ మధ్యలో సెలవు దినాలు ఉంటే కనుక ఆ మరుసటి రోజు ఆ కోటాను విడుదల చేస్తారని టీటీడీ గతంలోనే తెలిపింది. ఈ మేరకు టీటీడీ ఆగస్టు నెలకు సంబంధించి దర్శన టికెట్లు, ఆర్జితసేవలు, వసతి గదుల ఆన్‌లైన్ కోటా విడుదలకు షెడ్యూల్ ఇలా ఉంటుంది.. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఆగస్టు నెల కోటాను మే 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం మే 19 ఉదయం 10 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు మే 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి ఆర్జిత సేవా టికెట్లు మంజూరవుతాయి.

తిరుమల శ్రీవారి కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల ఆగస్టు నెల కోటాను ఈ నెల 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అలాగే తిరుమల శ్రీవారి వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మే 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల శ్రీవారి శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల ఆన్ లైన్ కోటాను మే 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.

తిరుమల శ్రీవారిని వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు దర్శించుకునేందుకు వీలుగా ఆగస్టు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మే 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో జూలై నెల గదుల కోటాను మే 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ మేరకు తిరుమల శ్రీవారి భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

# ఏపీటీఎస్ సేవలు మరింత విస్తృతం

## మన్నవ మోహనకృష్ణ

విజయవాడ,15 మే (క్రాంతి న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం ఐటీ అభివృద్ధికి తీసుకొస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయాలను ప్రారంభిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకలాపాలను సమర్థంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక, సైబర్ సెక్యూరిటీ సేవలను మరింత విస్తరిస్తామన్నారు. ఏపీ అంతటా డిజిటల్ పాలనను ముందుకు తీసుకెళు_న్నామని వివరించారు. "రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ విధానాలను అమలు చేసే నోడల్ ఏజెన్సీగా ఏపీటీఎస్ వివిధ రకాల సేవలను అందిస్తోంది. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీంలో ఈ సంస్థ నమోదైంది. కీలకమైన సైబర్ సెక్యూరిటీ ఆడిట్లు, భద్రతా బలహీనతలను అంచనా వేసి వాటి పరిష్కారానికి చొరవ చూపే సామర్థ్యం మాకుంది. రాబోయే రోజుల్లో ఈ సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్‌ను కేవలం ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేటు రంగంలోకి విస్తరించబోతున్నాం. ఇందులో ముఖ్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, బీమా, ఆరోగ్యం, టెలికాం తదితర రంగాలు ఉండబోతున్నాయి. పొరుగు రాష్ట్రాల్లోనూ సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తద్వారా ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఏపీటీఎస్ ప్రొక్యూర్‌మెంట్ సర్వీసెస్ లక్ష్యం సుమారు రూ.600 కోట్లుగా నిర్దేశించాం" అని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.



# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ పెట్టొచ్చా..? ప్రథమ మహిళ ప్రశ్న

రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్ లైన్ విధిస్తూ ఇటీవలే సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి ఆపేయడంపై ఇటీవలే సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని 415 పేజీలతో కూడిన తీర్పును సుప్రీం కోర్టు వెల్లడించింది.



ఈ నేపథ్యంలోనే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీం కోర్టు తీర్పుపై స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేవీ లేనప్పుడు కోర్టు అలా ఎలా తీర్పు ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లుగా సమాచారం. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద సుప్రీం కోర్టు తీర్పుపై 14 రాజ్యాంగ సంబంధిత ప్రశ్నలపై సలహా కోరారు. ఈ ప్రశ్నల్లో రాజ్యాంగ అధికారాలు, పరిమితులు, శాసన ప్రక్రియలకు సంబంధించినవి ఉన్నాయి.

ఆ 14 ప్రశ్నలు ఇవే..

1. భారత రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారం గవర్నర్‌కు ఒక బిల్లు సమర్పించబడినప్పుడు, ఆయన ముందు ఉన్న రాజ్యాంగపరమైన ఎంపికలు ఏంటి?

2. భారత రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారం ఒక బిల్లు తన వద్దకు వచ్చినప్పుడు, సంబంధిత రాష్ట్ర గవర్నర్, మంత్రిమండలి సలహా తీసుకోవద్దా?

3. భారత రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారం గవర్నర్ రాజ్యాంగపరమైన విచక్షణను ఉపయోగించడం న్యాయ సమ్మతమైనదా?

4. భారత రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?

5. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద గవర్నర్‌కు శాసనాలపై నిర్ణయం తీసుకునే అధికారాలు ఉన్నాయి, ఇందులో బిల్లును ఆమోదించడం, నిలిపివేయడం, పునర్విచారణ కోసం తిరిగి పంపడం లేదా రాష్ట్రపతి పరిశీలన కోసం రిజర్వ్ చేయడం వంటివి ఉన్నాయి. ఈ అధికారాల వినియోగానికి రాజ్యాంగంలో స్పష్టమైన సమయ పరిమితి లేదా నిర్దిష్ట విధానం నిర్దేశించబడ లేదు. న్యాయాధికార ఆదేశాల ద్వారా సమయ పరిమితులు విధించవచ్చా?

6. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణ వినియోగం న్యాయ సమ్మతమైనదా?

7. రాజ్యాంగబద్ధంగా నిర్దేశిత సమయ పరిమితి, రాష్ట్రపతి శక్తుల వినియోగ పద్ధతి లేనప్పుడు, ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణ వినియోగం కోసం న్యాయ ఆదేశాల ద్వారా సమయ పరిమితులు విధించబడవచ్చా, వినియోగ పద్ధతిని నిర్దేశించవచ్చా?

8. రాష్ట్రపతి శక్తులను నియంత్రించే రాజ్యాంగ పథకం ఆధారంగా, ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీం కోర్టు అభిప్రాయం పొందడం అవసరమా?

9. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200, ఆర్టికల్ 201 కింద గవర్నర్ మరియు రాష్ట్రపతి నిర్ణయాలు, చట్టం అమలులోకి రాకముందు దశలో న్యాయ సమ్మతమైనవా? ఒక బిల్లు చట్టంగా మారక ముందే దాని విషయంపై న్యాయ నిర్ణయం తీసుకోవడం కోర్టులకు ఆమోదయోగ్యమైనదా?

10 భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్ యొక్క రాజ్యాంగ అధికారాలు, ఆదేశాలను ఏ విధంగానైనా భర్తీ చేయవచ్చా?

11. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం అమలు చేయగలదా?

12. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) నిబంధన దృష్ట్యా, ఈ గౌరవనీయ న్యాయస్థానం యొక్క ఏదైనా ధర్మాసనం దాని ముందు విచారణలను విచారించాలా వద్దా అని ముందుగా నిర్ణయించడం తప్పనిసరి కాదా? రాజ్యాంగ వివరణకు సంబంధించిన చట్టపరమైన ప్రశ్నలను కలిగి ఉండే స్వభావం ఈ ప్రశ్నకు ఉంది మరియు దానిని ఐదుగురు న్యాయమూర్తులకు తక్కువ కాని న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా?

13. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు అధికారాలు విధానపరమైన చట్టానికి సంబంధించిన విషయాలకే పరిమితం కావా? రాజ్యాంగం లేదా వర్తించే చట్టంలోని ప్రస్తుత ముఖ్యమైన లేదా విధానపరమైన నిబంధనలకు విరుద్ధమైనవి లేదా విరుద్ధంగా ఉన్నవి ఏంటి?

14. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా తప్ప, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను నిర్ణయించడానికి సుప్రీం కోర్టు యొక్క ఏదైనా అధికార పరిధిని రాజ్యాంగం నిరోధిస్తుందా?

ఒక బిల్లు గవర్నర్ వద్ద ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంటే, దానిని ఆమోదించబడినదిగా పరిగణించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిన నేపథ్యంలో రాష్ట్రపతి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ రాజ్యాంగం రాష్ట్రపతికి ఒక బిల్లుపై నిర్ణయం తీసుకునే విచక్షణాధికారాన్ని ఇస్తుందని అన్నారు. అలాంటప్పుడు సుప్రీం కోర్టు ఈ విషయంలో ఎలా జోక్యం చేసుకోగలదని ముర్ము ప్రశ్నించారు..

# సరస్వతీనది పుష్కర స్నానమాచరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు



కాళేశ్వరం,15 మే (క్రాంతి న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు సరస్వతీనది పుష్కరస్నానమాచరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు.

గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. ఇవాళ వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు.

సరస్వతి నవరత్న మాల హారతి

ప్రతిరోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాల హారతి ఉంటుంది. దీంతోపాటు కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలికంగా టెంట్ సిటీని నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసింది. ప్రతిరోజు సగటున లక్షన్నర మంది వస్తారని దేవాదాయశాఖ అంచనా వేసింది.

# అందాల రాశులా..? ధాన్యపు రాశులా..? రేవంత్ సర్కారు ప్రాధాన్యత ఏంటి..? : వై సతీష్ రెడ్డి

హైదరాబాద్ ,15 మే (క్రాంతి న్యూస్): రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కారు ప్రాధాన్యత ధాన్యపు రాశులా..? లేకపోతే అందాల రాశులా అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం రోజు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణలో అందాల పోటీ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నారన్న ఆయన పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వారం రోజులపాటు నిర్వహించిన ఈ మొబిలిటీ వీక్ ఫార్ములా ఈ రేస్‌పై కాంగ్రెస్ పార్టీ విషం చిమ్మిందన్నారు. ఫార్ములా ఈ రేస్ జరగడానికి వారం రోజుల ముందే రూ. 40 కోట్ల ఖర్చుతో వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది, అప్పటి మంత్రి కేటీఆర్‌దని తెలిపారు. కానీ.. కేటీఆర్‌కు, గత ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న దురుద్దేశంతో ఫార్ములా రేసు మళ్లీ రాష్ట్రానికి రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుందని మండిపడ్డారు.



కానీ ఇదే కాంగ్రెస్ ఇప్పుడు ప్రభుత్వంలోకి వచ్చాక రూ. 200 కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలు నిర్వహిస్తుందని వీటి ద్వారా ఇప్పటివరకు ఒక్క రూపాయి అయినా పెట్టుబడి వచ్చాయా సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఒక్క రూపాయి పెట్టుబడి కూడా తీసుకురాకుండా లక్ష రూపాయలకు ప్లేటు చొప్పున భోజనం అందాల భామలకు వడ్డిస్తూ తెలంగాణ ప్రజల విలువైన సొమ్మును వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గుజరాత్‌లో ట్రంప్ వచ్చినప్పుడు అడ్డుగోడలు కట్టినట్టు ఇప్పుడు వీధి వ్యాపారులను తొలగించి వారి జీవితాన్ని రోడ్డుపాలు చేసి పిల్లల భామలను రామప్ప తీసుకెళ్లారని అన్నారు. ఇప్పుడు

రూ.200 కోట్లు ఎవరికి కావాలి ..? ఫార్మర్‌కి కావాలా..? ఫ్యాషన్ కి కావాలా..? ఇబ్బందులు పడుతున్న రైతులకు కావాలా..? సర్కారు ప్రాధాన్యత ఏంటి అని ప్రశ్నించారు. అకాల వర్షాలతో కల్లాల్లో పంటలు దెబ్బతిని వరదలో వడ్లు కొట్టుకపోతుంటే ఆడబిడ్డలు కన్నీళ్లు పెడుతున్నా.. ఏ ఒక్క మంత్రి కూడా అటువైపు కన్నెత్తి చేసిన పాపాలు పోవడం లేదన్నారు. ములుగు జిల్లాలో 200 ఎకరాల్లో పంట నీటిపాలై రైతులు ఏడుస్తూ ఉంటే స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క రైతులను పరామర్శించకుండా అందాల పోటీల పేరుతో వారితో తిరుగుతూ జల్సాలు చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆదిలాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ పనిచేయక తాగునీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరం నడుస్తున్నారని%ా% వారిని పట్టించుకునే తీరిక.. వారి కోసం డబ్బులు ఖర్చు పెట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఓవైపు రైతులు ఆడబిడ్డ లేడుస్తుంటే వారిని పట్టించుకోకుండా అందగత్తెలను బస్సుల్లో తిప్పుకుంటూ వారికి డిన్నర్ ఇస్తూ జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. అదే రూ. 200 కోట్లు ఖర్చు పెడితే ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేసేదో ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని అన్నారు. తెలంగాణ సొమ్ము ఎవరికోసమో ప్రజలు ఆలోచించాలని వై సతీష్ రెడ్డి కోరారు.

## కామెడీ పేరుతో వేషాలా.. చట్టప్రకారం శిక్ష తప్పదు: సజ్జనార్ హెచ్చరిక



హైదరాబాద్,15 మే (క్రాంతి న్యూస్): కామెడీ పేరుతో తెలంగాణలో ఆర్టీసీ సిబ్బందికి విధులకు ఆటకం కలిగిస్తే యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదని హెచ్చరించారు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్. సోషల్ మీడియా పిచ్చి మాలోకాలపై పోలీస్ శాఖ సహకారంతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని వార్నింగ్ ఇచ్చారు.

టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తాజాగాట్విట్టర్ వేదికగా స్పందిస్తూ..'ఇదేం వెర్రి కామెడీ!?. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి ఎన్ని పిచ్చివేషాలైన వేస్తారా!? మీ పాపులారిటీ కోసం నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తారా!? . కామెడీ పేరుతో ఆర్టీసీ సిబ్బందికి విధులకు ఆటకం కలిగిస్తే #TGSRTC యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదు. ఇలాంటి సోషల్ మీడియా పిచ్చిమాలోకాలపై పోలీస్ శాఖ సహకారంతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది' అని హెచ్చరికలు జారీ చేశారు.

# చిన్నారి వేదవల్లి కుటుంబానికి సీఎం ఆర్థిక చేయూత.



హైదరాబాద్ ,15 మే (క్రాంతి న్యూస్): అల్లారుముద్దుగా పెంచుకున్న పాప ఒక్కసారిగా అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళ్తే బ్లడ్ క్యాన్సర్ అని పరీక్షల్లో తేలడంలో.. తల్లిదండ్రుల జీవితాలు పిడుగుపడినట్టు అయ్యింది.. పాపను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో పాప చికిత్సకు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. అయితే, వ్యాధి ముదరడంతో పాప ప్రాణాలు కోల్పోయింది. ఆమె చికిత్సకు గతంలో చేసిన వ్యయానికి సంబంధించి మరో రూ.7 లక్షలను సీఎంఆర్‌ఎఫ్ నుంచి విడుదల చేయాలని సీఎం శ్రీరేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఆ మొత్తాన్ని విడుదల చేశారు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులు నివాసం ఉంటున్నారు. రఘు ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగి. రఘు దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ (అనాప్లాస్టిక్ లార్జ్ సెల్ లార్జ్ లింఫోమా) అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారంగా మారడంతో 2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు అవసరమైన రూ.8 లక్షలను మంజూరు చేశారు. చికిత్స అందించినప్పటికీ అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో గతేడాది చివరలో వేదవల్లి మరణించింది. ఆమె చికిత్సకు గతంలో ఆ కుటుంబం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. దీంతో ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.7 లక్షలు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు వేదవల్లి తండ్రి రఘుకు గురువారం రోజు సచివాలయంలో అందజేశారు.

# పరగడుపున మునగాకు నీటిని తాగితే ఇన్ని ప్రయోజనాలా ..




హెల్త్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్లలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

# గుండెపోటుకు చెక్ పెట్టే ఈ ఫుడ్ ఐటమ్స్

హెల్త్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా, ఆడామగ తేడా లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. నిత్యం కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు , ఎలాంటి గుండె జబ్బుల ఆనవాళ్లు లేని ఆరోగ్యవంతులు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్‌లతో, కార్డియక్ అరెస్ట్‌ల తో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఆకస్మిక గుండె రుగ్మతలకు చెక్‌పెట్టేందుకు కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..



గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలు చేపలు, గుడ్లు. ఈ రెండింటిలోనూ ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు శాఖాహారులైతే చేపలు, గుడ్లకు బదులుగా డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. డ్రై ఫ్రూట్స్‌లో కూడా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులను నివారిస్తాయి. పప్పుధాన్యాలు, బీన్స్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరానికి పుష్కలంగా ప్రోటీన్‌ను అందించడంతోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతాయి.

అదేవిధంగా సిట్రస్ జాతి పండ్లలో కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. సిట్రస్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దాంతో ఆకస్మిక గుండెపోట్లు, కార్డియాక్ అరెస్ట్‌ల వంటివి జరగకుండా ఉంటాయి.

# నల్ల జీలకర్రను వాడుతున్నారా..

హెల్త్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): జీలకర్రను మనం ఎప్పటి నుంచో వంట ఇంటి పోపు దినుసుగా ఉపయోగిస్తున్నాం. జీలకర్రను నిత్యం అనేక వంటల్లో వేస్తుంటారు. జీలకర్రను కూరల్లో వేస్తే కూరలు చక్కని వాసన వస్తాయి. రుచిగా కూడా ఉంటాయి. అయితే జీలకర్రలో మరో రకం జీలకర్ర కూడా ఉంటుంది. అదే నల్ల జీలకర్ర. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ నల్ల జీలకర్రను కూడా మనం ఉపయోగించవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. నల్ల జీలకర్రను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుండాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపులకు..

నల్ల జీలకర్రలో అధికంగా ఉండే థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను రోజూ సేవిస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నల్ల జీలకర్రలో



ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. అంటే దీన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. నల్ల జీలకర్రలో ఉండే సమ్మేళనాలు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. నల్ల జీలకర్రను తీసుకుంటే అలర్జీలను సైతం తగ్గించుకోవచ్చు. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఊపిరి సరిగ్గా పీల్చుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..

అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నల్ల జీలకర్ర ఎంతగానో మేలు చేస్తుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్రను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతోపాటు ట్రై గ్లిజరైడ్స్ కూడా తగ్గుతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

క్యాన్సర్ కణాలకు ఔషధం..

నల్ల జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. సైంటిస్టులు జంతువులపై చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. నల్ల జీలకర్ర నుంచి తీసిన నూనె కూడా మనకు లభిస్తుంది. దీన్ని వాడడం వల్ల అనేక చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మొటిమలు, గజ్జి, తామర, దురద, సోరియాసిస్ వంటి సమస్యలకు ఈ నూనె చక్కగా పనిచేస్తుంది. గాయాలు, పుండ్లను త్వరగా మానేలా కూడా చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర నూనె జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది. శిరోజాలకు దీన్ని రాస్తుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. ఇలా నల్ల జీలకర్రను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.

# పసుపు, మిరియాల పొడిని కలిపిన గోల్డెన్ మిల్క్ తాగితే?

హెల్త్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): పసుపు పాలు లేదా గోల్డెన్ మిల్క్ ప్రయోజనాల గురించి మీకు తెలుసా? ఈ పసుపు పాలు తయారుచేయడానికి సరైన మార్గం ఏమిటో చూద్దాం. పసుపు పాలు తాగడం వల్ల జలుబు, ఫ్లూ నయం కావడంతో పాటు దీర్ఘకాలిక నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

పసుపు పాలు తాగడం వల్ల వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది.

నల్ల మిరియాలను పసుపు పాలలో కలిపి తీసుకుంటే చాలా మేలు జరుగుతుంది. గోల్డెన్ మిల్క్ తయారుచేయడానికి, పావు టీస్పూన్ పసుపు, చిటికెడు నల్ల మిరియాల పొడిని అరకప్పు వెచ్చని పాలలో కలపండి.

తీపి లేకుండా తాగలేకపోతే కాస్త బెల్లం జోడించండి. పాలను గ్యాస్‌పై వేడి చేసి అందులో పసుపు వేయాలి. మీరు పాలను వేడి చేసేటప్పుడు పసుపు, యాలకులు కూడా వేయవచ్చు.

ముందు చెప్పుకున్న ఆరోగ్య చిట్కాలు ఆచరించే ముందు వైద్యుడిని సంప్రదించండి



# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేతకు
## 36 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ




స్పోర్ట్స్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు చెందిన ప్రైజ్‌మనీని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇవాళ ప్రకటించింది. గత టోర్నీలతో పోలిస్తే .. నజరానాను రెండింతలు పెంచేశారు. వచ్చే నెల జూన్ 11వ తేదీ నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ ఫైనల్ నెగ్గిన జట్టుకు 3.6 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కనున్నది. గత ఎడిషన్‌తో పోలిస్తే ఇది రెండింతలు ఎక్కువే. 2023లో ఇండియాపై ఫైనల్లో నెగ్గిన ఆస్ట్రేలియాకు 1.6 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది.
2025 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్.. లార్డ్స్ మైదానంలో జరగనున్నది. ఇక ఫైనల్లో ఓడిన జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ అందుతుంది. గత ఏడాది టోర్నీలో రన్నరప్‌కు 8 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ కల్పించారు. టెస్టు క్రికెట్ ప్రాముఖ్యతను పెంచే ఉద్దేశంతో ప్రైజ్‌మనీ పెంచినట్లు ఐసీసీ ఓ ప్రకటనలో వెల్లడించింది.
డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఈసారి దక్షిణాఫ్రికా ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్‌తో జరిగిన హోం సిరీస్‌లో ఆ జట్టు నెగ్గింది. 69.44 శాతం పాయింట్లతో టేబుల్‌లో అగ్రస్థానంలో నిలుచున్నది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా 67.54 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నది. 50.00 పాయింట్లతో ఇండియా మూడవ స్థానంలో నిలుచున్నది.
ఐసీసీ చైర్మెన్ జే షా మాట్లాడుతూ.. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు చెందిన మూడవ సైకిల్ ఆసక్తికరంగా సాగినట్లు చెప్పారు. కాంపిటీషన్ చివరలో మాత్రమే ఫైనలిస్టుల వివరాలు తెలిసినట్లు తెలిపారు. వేర్వేరు దేశాలకు చెందిన ఆటగాళ్ల అసాధారణ పర్ఫార్మెన్స్ ఆకట్టుకున్నట్లు తెలిపారు. లార్డ్స్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను క్రికెట్ అభిమానులు ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నట్లు జే షా చెప్పారు.

# హ్యాండ్ ఇచ్చిన జోస్ బట్లర్..
## గుజరాత్ జట్టులోకి విధ్వంసకర వీరుడు?

స్పోర్ట్స్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్-2025 పునఃప్రారంభానికి సర్వం సిద్ధమైంది. మే 17వ తేదీ నుంచి క్యాష్ రిచ్ లీగ్‌లోని మిగిలిన మ్యాచులు మొదలవనున్నాయి. అయితే ఐపీఎల్ పునఃప్రారం వేళ గుజరాత్ టైటాన్స్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్.. జాతీయ విధుల కారణంగా ఈ ఏడాది సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం కానున్నాడు.



భారత్-పాక్ మధ్య ఉద్రిక్తల కారణంగా స్వదేశానికి వెళ్లిపోయిన బట్లర్..తిరిగి ఐపీఎల్‌లో పాల్గొనేందుకు రావడం లేదు. ఈ విషయాన్ని బట్లర్ ఇప్పటికే గుజరాత్ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. వెస్టిండీస్‌తో త్వరలో జరగబోయే టీ20, వన్డే సిరీస్‌లకు ఎంపిక చేసిన ఇంగ్లండ్ జట్టులో బట్లర్ సభ్యునిగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. మే 29 నుంచి ఇంగ్లండ్ జట్టు విండీస్ పర్యటన ప్రారంభం కానుంది. కాగా తొలుత బట్లర్ ఐపీఎల్‌లో ఆడేందుకు తిరిగి భారత్‌కు వస్తాడని, ప్లే ఆఫ్స్‌కు మాత్రమే దూరం కానున్నాడని వార్తలు వినిపించాయి. కానీ పూర్తిగా ఇప్పుడు మిగిలిన సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. జోస్ బట్లర్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఏడాది సీజన్‌లో 11 మ్యాచులు ఆడిన బట్లర్..71.43 సగటుతో 500 పరుగులు చేశాడు. ప్లే ఆఫ్స్‌కు ముందు బట్లర్ దూరం కావడం గుజరాత్‌కు గట్టి ఎదురు దెబ్బగానే చెప్పాలి. గుజరాత్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. టైటాన్స్‌కు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇందులో ఒక్క మ్యాచ్ గెలిచినా చాలు గిల్ సేన తమ ప్లే ఆఫ్ బెర్త్‌ను ఖారారు చేసుకుంటుంది.
గుజరాత్ జట్టులోకి స్టార్ ప్లేయర్..
ఇక గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం బట్లర్ స్థానాన్ని శ్రీలంక వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండీస్‌తో భర్తీ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ శ్రీలంక క్రికెటర్ పాకిస్తాన్ సూపర్ లీగ్-2025లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే పీఎస్ఎల్ తాత్కాలికంగా వాయిదా పడడంతో మెండిస్‌తో గుజరాత్ టైటాన్స్‌తో జతకట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. గుజరాత్ టైటాన్స్ తమ తదుపరి మ్యాచ్‌లో మే 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

# తెలంగాణ పతక ధమాకా

స్పోర్ట్స్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): బీహార్ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్ల పతక హవా దిగ్విజయంగా కొనసాగుతున్నది. బుధవారం వేర్వేరు ఈవెంట్లలో మన రాష్ట్ర ప్లేయర్లు సత్తాచాటారు. మహిళల జిమ్నాస్టిక్స్‌లో నిశిక అగర్వాల్ స్వర్ణం సహా రెండు కాంస్య పతకాలతో అదరగొట్టింది. టెన్నిస్‌లో బసిరెడ్డి రిశితారెడ్డి స్వర్ణం, రజతం ఖాతాలో వేసుకోగా, లక్ష్మి సిరికి కాంస్యం దక్కింది. మహిళల ఫెన్సింగ్‌లో హురెన్ అదీబా కాంస్యం సొంతం చేసుకుంది.




జిమ్నాస్టిక్స్ వాల్టింగ్ టేబుల్ ఈవెంట్‌లో నిశిక 12.33పాయింట్లతో పసిడి పతకంతో మెరిసింది. అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ అగ్రస్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో అనౌష్క పాటిల్(12.10), సారా రవుల్(11.70) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. అదే జోరు కొనసాగిస్తూ అన్‌ఈవెన్ బార్స్‌లో నిశిక 9.700 స్కోరుతో కాంస్యం ఖాతాలో వేసుకోగా, బాలెన్సింగ్ బీమ్‌లో మరో కాంస్యం లభించింది.
మహిళల సింగిల్స్ ఫైనల్లో రిశితారెడ్డి 6-1, 2-6, 6-3తో ఐశ్వర్య జాదవ్(మహారాష్ట్ర)పై విజయంతో పసిడి దక్కించుకుంది. డబుల్స్ తుది పోరులో రిశిత, లక్ష్మి సిరితో కలిసి రజతం కైవసం చేసుకుంది. ఈ మధ్య నిలకడగా రాణిస్తున్న రిశిత ప్రస్తుతం జూనియర్ ఐటీఎఫ్ విభాగంలో తెలంగాణలో నంబర్‌వన్ ప్లేయర్‌గా కొనసాగుతున్నది. దేశ వ్యాప్త ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 3వ ర్యాంక్‌లో ఉన్న రిశిత..అంతర్జాతీయంగా 177వ ర్యాంక్‌లో ఉంది.

# ఆసక్తి రేపుతున్న ఢిల్లీ క్యాపిటల్స్
## మాజీ ఆటగాడి పోస్ట్

స్పోర్ట్స్ న్యూస్ ,15 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ ఫ్రాంచైజీలు తాత్కాలిక రీప్లేస్‌మెంట్ల కోసం వెతుకుతున్న వేళ, టీమిండియా ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ ఓపెనర్ పృథ్వీ షా పెట్టిన ఓ పోస్ట్ ఆసక్తి రేపుతోంది. ఈ సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోని షా.. "బ్రేక్ కావాలంటూ" ఓ పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు షా రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాడని కామెంట్లు చేస్తున్నారు.
2018లో అరంగేట్రం చేసిన 25 ఏళ్ల షా.. ఐపీఎల్‌లో డీసెంట్ రికార్డు (79 మ్యాచ్‌ల్లో 147.467 స్ట్రయికరేట్‌తో 1892 పరుగులు) కలిగి ఉన్నాడు. అయితే వ్యక్తిగత అలవాట్లు, ఫిట్‌నెస్ కోల్పోవడం అతన్ని ఐపీఎల్ పాటు దేశవాళీ క్రికెట్‌కు దూరం చేశాయి. గత సీజన్‌లో ఢిల్లీకి ఆడిన షా.. 8 మ్యాచ్‌ల్లో 163.63 స్ట్రయికరేట్‌తో 198 పరుగులు చేశాడు. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ సేవలు కోల్పోవడంతో షా ఆ జట్టులో చోటు ఆశిస్తున్నాడు. ప్రస్తుత తరుణంలో షాకు ఢిల్లీ అవకాశం ఇవ్వకపోయినా ముంబై ఇండియన్స్ ఛాన్స్ ఇవ్వొచ్చన్న టాక్ నడుస్తుంది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇంగ్లండ్ ఆటగాడు విల్ జాక్స్ స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశీయ బ్యాటర్ కోసం చూస్తుందని సమాచారం.
ఒకప్పుడు టీమిండియా భవిష్యత్తుగా కీర్తించబడ్డ పృథ్వీ షా ఇప్పుడు ఐపీఎల్‌లో ఛాన్స్ కోసం వెంపర్లాడటం ఆసక్తికరంగా మారింది. క్రమశిక్షణ లేకపోతే ఎంత టాలెంట్ ఉన్నా ఇలాంటి గతే పడుతుందని జనాలు అంటున్నారు. పృథ్వీ షాలా కావొద్దని ఇప్పుడిప్పుడే ఫైన్ అవుతున్న యువ ఆటగాళ్లకు సూచిస్తున్నారు.



ఇదిలా ఉంటే, భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధం కారణంగా వారం రోజులు వాయిదా పడిన ఐపీఎల్ 2025 మే 17 నుంచి పునఃప్రారంభం కానుంది. యుద్ధం నేపథ్యంలో స్వదేశాలకు వెళ్లిపోయిన విదేశీ క్రికెటర్లు జాతీయ జట్ల అవసరాల దృష్ట్యా ఐపీఎల్ తదుపరి లెగ్‌లో పాల్గొనలేకపోతున్నారు. కొందరు ఇతరత్రా కారణాల చేత ఐపీఎల్‌లో కొనసాగేందుకు విముఖత చూపారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ గవర్నింగ్ బాడీ తిరిగి రాని ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు వెసులుబాటు కల్పించింది ఈ క్రమంలోనే పృథ్వీ షా లాంటి చాలా మంది భారత ఆటగాళ్లు ఛాన్స్‌ల కోసం ఎదురుచూస్తున్నారు.

KR TV క్రాంతి
# సినిమా న్యూస్
epaper.krtvnews.com

## పెళ్లి కాకుంటే ఆ హీరోతో డేటింగ్ చేసేదంట



అందాల ముద్దుగుమ్మ అనసూయ న్యూస్ రీడర్‌గా కెరియర్ మొదలు పెట్టి, ఆ తర్వాత యాంకర్ గా మారింది. జబర్దస్త్‌తో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న తర్వాత సినిమాలలోకి అడుగుపెట్టింది. 2003లో మొదటి సారి తెరపై కనిపించిన అనసూయ దాదాపు 13 సంవత్సరాల తర్వాత 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రంలో నాగార్జునతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అందులో అనసూయ నటనకి మంచి మార్కులే పడ్డాయి. ఇక అదే సంవత్సరం అనసూయ చేసిన 'క్షణం' చిత్రం కూడా మంచి ఆదరణ పొందింది. ఇక నటిగా అనసూయ స్థాయిని పెంచిన చిత్రం రంగస్థలం కాగా, ఇందులో రంగమ్మత్త పాత్ర ఆమె కెరీర్‌లో మైల్ స్టోన్‌గా నిలిచింది. ప్రస్తుతం టీవీ షోలతోపాటు కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు అనసూయ భరద్వాజ్.అయితే అనసూయ తాజాగా ఓ బుల్లితెర కార్యక్రమంలో తన కెరీర్ గురించి మాట్లాడుతూ టాలీవుడ్ హీరోలపై సరదాగా కామెంట్స్ చేసింది. యాంకర్ రవి, శ్రీముఖి హోస్ట్ చేసిన టీవీ షోలో టాస్క్ ప్రకారం అడిగిన ప్రశ్నలన్నింటికి నిజాయితీగా సమాధానం చెప్పాలి. లేదంటే పచ్చి మిరపకాయ తినాల్సి వస్తుంది అని యాంకర్ రవి, శ్రీముఖి తెలిపారు. దీంతో అనసూయ ఛాలెంజ్ ని యాక్సెప్ట్ చేసింది. ఇక రవి ప్రశ్నిస్తూ మీకు ఒకవేళ పెళ్లి కాకుంటే టాలీవుడ్ లో ఏ హీరోతో డేటింగ్ చేసేవారు అని అడగ్గా, దానికి ఏ మాత్రం ఆలోచించకుండా రామ్ చరణ్ అని సమాధానం చెప్పింది.


అలానే అడవి శేష్ గురించి కూడా కామెంట్స్ చేస్తూ.. శేష్ షూటింగ్ లొకేషన్ లో మిలిటరీ ఆఫీసర్ లాగా స్ట్రిక్ట్ గా ఉంటారు. అడవి శేషు అలా ఉండడం వల్లే క్షణం కానీ, అతని ఇతర చిత్రాలు కానీ విజయం సాధిస్తున్నాయంటూ ప్రశంసలు కురిపించింది. ఇక ఇదే షోలో తన భర్త శశాంక్ భరద్వాజ్ గురించి మాట్లాడుతూ.. ఆయనలో ఉన్న ఒకే ఒక్క నెగిటివ్ క్వాలిటీ షార్ట్ టెంపర్ అని పేర్కొంది. మిగిలిన అన్ని విషయాల్లో తన భర్త మిస్టర్ పర్ఫెక్ట్ అంటూ ప్రశంసలు కురిపించింది. తన పేరు గురించి కూడా ప్రస్తావిస్తూ.. మొదట తన తల్లి తనకి పవిత్ర అనే పేరు పెట్టాలనుకుంది. అందుకే పవిత్ర అనే పేరు కూడా తనకిష్టమని అనసూయ తెలిపింది.

## ట్రెండింగ్ టైటిల్‌తో వచ్చేసిన రామ్..




మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో రామ్ నటిస్తోన్న సినిమా పేరు ఖరారైంది. నేడు ఈ యంగ్ హీరో పుట్టినరోజు సందర్భంగా టైటిల్‌ను ప్రకటించారు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' అంటూ టైటిల్ గ్లింప్స్ విడుదల చేశారు. 'బయోపిక్ ఆఫ్ ఏ ఫ్యాన్' అనేది ట్యాగ్ లైన్. ఇందులో సాగర్‌గా రామ్ కనిపించనుండగా.. మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ బోర్సే అలరించనున్నారు.
ఇక ఈ సినిమాలో నటుడు ఉపేంద్ర కీలకపాత్రలో కనిపించనున్నారు. సినిమా కథలో ఉపేంద్ర హీరో కాగా.. ఆయన్ని అభిమానించే వ్యక్తిగా రామ్ ఇందులో కనిపించనున్నట్లు వీడియో ఆధారంగా అర్థమవుతోంది. రామ్ 22వ సినిమాగా రానున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుంది. హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీగా ఇది రానుంది. మైత్రీ మూవీస్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్‌లు దీన్ని నిర్మిస్తున్నారు. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో 'ఆంధ్ర కింగ్ తాలూకా.. టికెట్టు ఇవ్వాల్సిందే' అనే డైలాగ్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది.

## హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌పై కేసు



హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పై కేసు నమోదు అయింది. జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీలో నివాసం ఉంటున్న ఆయన ఇంటికి వెళ్తున్న సమయంలో అపసవ్య దిశలో కారు నడిపినట్లు పోలీసులు గుర్తించారు. తనని అడ్డుకున్న ట్రాఫిక్ పోలీసుతో ఆయన దురుసుగా ప్రవర్తించారు. దీంతో తాజాగా ఆయనపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది.

## ఎవరూ యుద్ధాన్ని కోరుకోరు..




ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాల గురించి బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ మాట్లాడారు. కశ్మీర్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, భారత సాయుధ దళాలను ఆయన అభినందించారు.
బుధవారం ముంబయిలో జరిగిన 'కరాటే కిడ్: లెజెండ్స్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అజయ్ దేవ్‌గణ్ తన కుమారుడితో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన తొలిసారి ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. "నేను ఇలా చెప్పాల్సిన అవసరం లేదు. ఎవరూ యుద్ధాన్ని కోరుకోరు. కానీ.. దీనికి వేరే మార్గం లేనప్పుడు యుద్ధమే ఏకైక మార్గం అవుతుంది. నేను సాయుధ దళాలకు, ప్రధానికి, ప్రభుత్వానికి సెల్యూట్ చేస్తున్నాను. వారి పనిని వారు ధైర్యంగా, ప్రశంసనీయంగా చేశారు" అని అన్నారు. ఇక బాలీవుడ్ సెలబ్రిటీలు ఆపరేషన్ సిందూర్ గురించి పెదవి విప్పడం లేదంటూ ఇటీవల కొన్ని విమర్శలు ఎదురైన విషయం తెలిసిందే. వాటికి చెక్ పెట్టేందుకు తాజాగా కొందరు బీ టౌన్ ప్రముఖులు దీని గురించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్ వీర్‌సింగ్, అక్షయ్ కుమార్‌లు సాయుధదళాలపై ప్రశంసలు కురిపిస్తూ ఇటీవల పోస్ట్‌లు పెట్టారు.
పహల్గాంలో అమాయక పౌరులను పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకలపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోన్న పాకిస్థాన్‌కు గట్టిగా బదులు చెప్పింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్ ' పేరుతో మెరుపు దాడులతో విరుచుకుపడింది. 100 మంది ఉగ్రవాదులను హతమార్చింది.

## '7/జి బృందావన్ కాలనీ' సీక్వెల్‌లో హీరోయిన్‌గా మలయాళం నటి

తెలుగు సినిమా చరిత్రలో ఎన్నో ప్రేమ కథాంశాలతో సినిమాలు వచ్చాయి. కానీ, వాటిలో కొన్ని మాత్రమే ప్రేక్షకుల హృదయాలను కలచివేశాయి. అలాంటి చిత్రాలలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది 7/జి బృందావన్ కాలనీ. ఒక అందమైన ప్రేమకథా చిత్రంగా పేరు తెచ్చుకున్న ఈ సినిమాకు యుగానికి ఒక్కడు సినిమాతో గుర్తింపు పొందిన సెల్వ రాఘవన్ దర్శకత్వం వహించారు. ఇందులో రవి కృష్ణ మరియు సోనియా అగర్వాల్ హీరో హీరోయిన్లుగా నటించారు. 2004లో విడుదలైన ఈ సినిమా తమిళంలో కంటే తెలుగులోనే పెద్ద విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతోందని దర్శకుడు ప్రకటించిన విషయం తెలిసిందే.

7/జి బృందావన కాలనీ 2 పేరుతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సీక్వెల్‌కు కూడా సెల్వ రాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే మోషన్ పోస్టర్‌ను విడుదల చేయగా ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ సినిమాలో కథానాయిక రోల్‌కి సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. మొదట్లో ఈ సినిమాలో హీరోయిన్‌గా లవ్ టుడే ఫేమ్ ఇవానా, శంకర్ కూతురు అదితి శంకర్ నటిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీలో మరో కథానాయిక పేరు వినిపిస్తుంది. మలయాళ సినిమా రేఖచిత్రంతో సూపర్ హిట్ అందుకున్న నటి అనస్వరరాజన్ 7/జి బృందావన కాలనీ 2లో హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. కాగా ఈ విషయంపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానుంది.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com